అది అర్బన్ పోలీస్ స్టేషన్.

నగరానికి నడిబొడ్డులో ఉంది.

ఎవరికీ ధన, ప్రాణ, మాన నష్టాలు ఇతరుల వల్ల కలుగకుండా కాపాడ్డానికే మేమున్నది అంటారు.

అహర్నిశలూ అప్రమత్తంగా ఎవరి ఆర్తనాదం వినిపిస్తుందా! అని ఆత్రంగా ఎదురు చూస్తుంటారు.

నిజంగా రక్షించటానికే కంకణం కట్టుకున్నారనుకుంటే పొరపాటే. అదే నిజమైతే ఇన్ని దోపిడీలు జరిగేవి కాదు.

"వాళ్లెవరో వీళ్లకీ తెలును... కాని పట్టుకోరు..." అనుకుంటారు జనం. ఇటీవల పెరిగిపోతున్న వరకట్న కిరోసిను కేసుల వల్ల పోలీసులు కాసులు కొనుక్కోగలుగుతున్నారన్నదాంట్లో నిజం లేకపోలేదు. కన్నీటిని పన్నీటిగానూ, నెత్తురును అత్తరుగానూ మార్చుకునే మహత్తర శక్తి సంపన్నులు మన పోలీసులు.

# నెత్తురు-అత్తరు

'సితార'



మాష్టారు లేని తరగతి గదిలా ఉంది స్టేషన్, ఎస్సై లేక కబుర్లూ... జోకులూ... నవ్వులతో కోలాహలంగా ఉంది. ఇద్దరు కానిస్టేబుల్స్ పందెం వేసుకొని పులీ-మేకా ఆడుతున్నారు.

రైటరప్పారావు టైపురైటర్‌పై అల్లుడికి, ఒంటివేలుతో లెటర్ టైపు చేసుకుంటున్నాడు. "నీవు కోరిన అదనపు కట్నం అయిదు వేలూ అయిదు రోజుల్లో తీసుకొని వస్తున్నాను... ఈలోగా అమ్మాయిని మళ్లీ పంపించేయకు బాబూ!" అన్నది ఉత్తరంలోని సారాంశం. అయ్యగారు వచ్చేలోపుగా ఆట పూర్తి చేయాలని పీసీలూ, లెటర్ కంప్లీట్ చేయాలనీ రైటరూ నిమఘ్నమై ఉన్నారు. తక్కినవాళ్లు ఆంధ్రప్రదేశ్‌లో అంతకు ముందు రోజు జరిగిన తాజా దొంగతనాన్ని పేపర్లో వెదుకుతున్నారు...

అలాంటి సమయంలో అకస్మాత్తుగా ఆల్ సెవెన్సు పి.సి. ఆంజనేయులు తుపానులా వచ్చి తూలిపడ్డాడు.

అంతా అదిరి పడ్డారు.

"ఏమిటయ్యా! ఆ కంగారు ఆంజనేయులూ... ఏమైందీ!" అడిగాడు రైటరు.

"మీ అందరికీ ఓ శుభ వార్త చెపుతా! ముందు ఓ గ్లాసు ఫ్రిజ్ వాటరిస్తే ఎవరన్నా" అన్నాడు ఆంజనేయులు గచ్చు మీదే సెటిలయిపోతూ.

"ఆఫీసులో అయ్యగారికీ... ఇంటి దగ్గర అమ్మగారికీ... సేవలు చేయలేక చస్తుంటే... అందించాలో చిట్టీకొండా" టూ డబుల్‌సిక్స్ మండిపడ్డాడు.

"ఇదిగో... అయ్యగారి కూజాలో నీళ్లు... విన్నావివి... చాలా చల్లగా ఉన్నై... తాగి ఆ మంచి వార్త ఏమిటో చెప్పిచావు" అన్నాడు పి.సి. జాలి గుండె, గున్నారావు.

గ్లాసందుకుని గటగటా, కల్లులా, కార్చుకుంటూ తాగేశాడు ఆంజనేయులు. అందరూ విషయ మేమిటో అని అతన్నే చూస్తున్నారు ఆసక్తిగా.

ఆంజనేయులు ఆయాసం తగ్గింది ప్రారంభించాడు.

"మనందరికీ ఉగాది కానుకగా కొత్త సైకిళ్లు రాబోతున్నై" అన్నాడు. మనం పని చేస్తున్నది పంచదార ఫ్యాక్టరీలో కాదురో బోనస్‌లు రావటానికి శవాలకు కాపలా కాసే డిపార్టుమెంటులో... మనకెవరిస్తార్రా?" అన్నాడు రైటరు.

"ఆ శవమే ఇస్తుంది, బ్రదర్సు! వినండి, ఎం.డి. నాయుడుగారబ్బాయి మళ్లీ ఏక్సిడెంట్ చేశాడు... కొద్ది నిముషాల క్రితం, బైపాస్ రోడ్డులో" అని ఆపేశాడు ఆంజనేయులు, ఆ తర్వాత మీరాలోచించుకోండన్నట్టు. అందరికీ విషయం అర్థమైంది.

"ఇంతకీ అబ్బాయిగారి కారు క్రింద పడ్డవాడు... అవయవాలేమైనా పోగొట్టుకున్నాడా? పూర్తిగా విముక్తి పొందాడా?" ఎవరో అడిగాడు.

"వెంటనే పోయాట్ట... ఎవరో తెలీదు... ఊరికి చివర కనుక ఇంకా వివరాలు వినవడలేదు... నా చెవిని వడగానే వరిగెట్టుకు వచ్చేశా అయ్యగారికి చెపుదామని..." అన్నాడు ఆంజనేయులు.

"ఈసారి గట్టిగా పిండించాలి... మనిషి పోయాడు గనుక చచ్చినట్టు ఇస్తాడు ఆళ్ల బాబు... అయినా వండగలాంటి చావు కబుర్ని ఇంత చల్లగా చెపుతావేంటి ఆంజనేయులూ..." అన్నాడు హెడ్, వెంకట్రామయ్య.

అంతలో అయ్యగారి రెడ్ బుల్లెట్ వచ్చి ఆగింది.

ఓ కానిస్టేబులు ఎదురెళ్లి బండిని అందుకున్నాడు. ఎస్సై నుందర్రావు స్టేషన్‌లోకి వస్తూ... "ఏమిటీ అందరి ముఖాల్లో మతాబీలు వెలిగిపోతున్నై... ఏమిటయ్యా విశేషం" అంటూ తన సీటు దగ్గరికి వెళ్లాడు. మొత్త మందరూ అక్కడ చేరుకున్నారు.

"నిజంగానే మనకి వండుగ ముందుగానే వచ్చేసింది, నర్ మన ఎం. డి. నాయుడుగారబ్బాయి మళ్లీ ఎవరిమీంచో తన మారుతూ కారుని లాగించేశాట్ట నర్... ఎవరో పోయాట్ట కూడా" హెడ్ కానిస్టేబులు వెంకట్రామయ్య, విషయాన్ని నూక్ష్మంగా చెప్పేడు.

"గుడ్ న్యూస్... మంచి నమయానికి... మంచి వార్త చెప్పారయ్యా. నేను తల బద్దలు కొట్టుకుంటున్న ఓ నమన్య వరిష్కారం అయిపోయింది.

"సార్! ఈసారి మా నంగతి కూడా దృష్టిలో ఉంచుకోండి నర్ ఏం లేదు. మన స్టాఫంతా కొత్త సైకిళ్లు కొనుక్కుందాం అంటున్నారు. జీవిత మంతా ఈ దొంగ సైకిళ్లేనా అంటున్నార్ నర్" అన్నాడు వళ్లు బైట పెట్టి ఇకిలిస్తూ... రైటరు.


'అవును నర్' అంటూ దాన్ని అందరూ ముక్త కంఠంతో నపోర్టు చేశారు...

"ఓకె... ఓకే... మరో వది వేలు ఇండెంటు మీ కోనం పెడతా! నరా!" అన్నాడు ఎస్సై నుందరం.

"థ్యాంక్యూ నర్! నరిపోద్దినర్, సైకిలు వెయ్యి రూపాయలయి కూర్చుంది. జీతంలోంచి ఎలా కొనగలం నర్!" అన్నాడు ఆంజనేయులు.

"మనం జీతాలు ముట్టుకోకుండానే జీవితాలు గడిచిపోవాలి. అప్పుడే మన డిపార్టుమెంటు వవరు నిలబడేది. అధికారాన్ని ఉవయోగించుకోలేనివాడిందులో ఎందుకు... పోయి ఏ జనాభా లెక్కలో చూనుకోవాలి" అన్నాడు ఎస్సై... వకవకా నవ్వుతూ...

అతనలా నవ్వుతూంటే నల్లటి మీసాలు




నాట్యం చేశాయి.

"అబ్బాయిగారు ఇల్లు చేరే వుంటాడుగా ఇంకా మన ఫోను మోగలేదేమిటి నర్? నాయుడుగారు ఊళ్లో లేరేమో నర్" అన్నాడు రైటరు.

"లేదు... ఆయన ఊళ్లోనే వున్నాడు... చూడండి! కొద్ది క్షణాల్లోనే అంబ వలుకుద్ది... విషయం సెటిలయితే తప్ప మనం వెళ్లి ఎఫ్పైఐయ్యార్ రాయకూడదు... వెయిట్ చేద్దాం.." అన్నాడు ఎస్సై [రిలాక్సవుతూ].

అంత నిశ్శబ్దంగా రిసీవర్‌పైనే కన్నేసి వుంచారు... ఓల్డ్ గోడగడియారం చేసే టిక్...టిక్ శబ్దాలు తప్ప అంత డెడ్ సైలెంట్‌గా వున్నారు.

అదృష్టలక్ష్మి గజ్జలమోతలా, ఫోన్ రింగయింది.

అందరి ముఖాల్లోనూ ఆనందం పొంగి తొంగి చూచింది. ఎస్సై నుందర్రావు తాపీగా రిసీవర్ని అందుకున్నాడు.

"హలో!... ఎవరూ!"

"అవును నేను ఎస్సై నుందర్రావుని మాట్లాడుతున్నాను"

"నమస్కారం..నర్!... ఆఁ తెలిసింది నర్... ఇప్పుడే మా కానిస్టేబుల్స్ చెప్పారు నర్... అవునునర్... అబ్బాయి గారి కారు కింద వడ్డవాడు పోయాట్ట నర్..." ఇంకా

"నోనర్... ఇంకా ఇతనెవడో తెలియదు నర్... ఇంకా ఏ రిపోర్టూ రాలేదు నర్... సిటీకి కాస్త దూరంగా జరిగిందిగా నర్... అందుకని..."

"ఆ చెప్పండి నర్... అలాగె నర్... మీరు చెప్పాలా, కానీ... ఈసారి కాస్త కష్టం కావచ్చునర్... ... అహాఁ... అదికాదు నర్... అబ్బాయిగారే డ్రయివ్ చేస్తున్నట్టు ఎవరో చూచి... అరిచాట్ట... అంతా విన్నారట...నర్ రేపు వాడెవడో బోనులో ప్రత్యక్షమైతే... అది సార్ నేడౌట్"

"నాకు తెలును నర్... తమరు మేనేజ్ చేయలేంది ఏముంటుంది నర్... బ్రేకులు ఫెయిలయినట్టు బ్రేకినస్పెక్టర్ ఇస్తాడు. గవర్నమెంట్ డాక్టరు నరేనరి... పోతే మీ డ్రయివరు తనే నడిపినట్టు తలూపుతాడు.. అబ్బాయిగారు యీ రోజు అనలు ఊళ్లోనే లేరు. ఫ్యాక్టరీ వనిమేద బొంబాయి వెళ్లారు... దానికి ఋజువు వుంటుంది... అంత మామూలేగా నర్...

"నా వంతు నహాయం నేనూ చేసేవాడినే నర్... కానీ నాకో ప్రాబ్లెమ్ వచ్చి ఓ నెల సెలవు పెడదాం అనుకుంటున్నా నర్... రేవటి నుంచే... నే వుంటే తప్పునినరిగా...."

"ఏం లేదు నర్... మా అమ్మాయికి మంచి నంబంధం వచ్చింది నర్... నా బలం చూచుకోకుండానే 'ఊ' అనేశాను నర్... 'నలభై' కూడబెట్టాలి నర్... నాలుగు చోట్లకీ అప్పు కోనం తిరగాలి... తీరా ముహూర్తాలు కూడా పెట్టేశాం... అందుకని...

"అంత కన్నానా నర్!... థ్యాంక్యూ నర్... పెళ్ళి మీ చేతులమీదుగా జరిగినంత ఆనందంగా ఉంది నర్!... ఈ రాత్రికి వచ్చి కనిపిస్తా నర్.... ఇంకెందుకు పెడతాను నర్ లీవు... ఇప్పుడే ప్రమాదం జరిగిన స్పాట్‌కి వెళ్తాను నర్... వర్రీ కాకండి నర్... మిగిలిన విషయాలు వెంటనే చూడండి నర్"

రిసీవరు పెట్టేసేలా ఉన్నాడని తెలియగా... అప్పారావు, తమ స్టాఫ్ అభ్యర్థనని గుర్తు చేస్తూ ఓ స్లిప్‌ని ఎస్సైకి అందించాడు. అది చదవగానే... నవ్వుకుంటూ

"సార్... మరో చిన్ని రిక్వస్టు నర్... అదే.... ఇక్కడ మా స్టేషన్ సిబ్బంది అంతా రేవు ఉగాదికి కొత్త సైకిళ్లు తొక్కాలని ముచ్చటవడుతున్నారు నర్... తమని అడగమంటున్నారు... ఆయ్... అవును నర్... పేరుండిపోద్ది నర్... ఎంతోనా నర్ ఓ 'వది' వడేస్తే నరిపోతుంది నర్... థ్యాంక్యూ నర్..."

"అలాగే నర్.... ఎఫ్పైఆర్... జాగ్రత్తగా రాస్తానుగా నర్... యిప్పుడే వెళ్తున్నా నర్... త్వరగా శవాన్ని ఆనువత్రికి వంపివేయాలి. ఆలస్యమైతే రాజకీయ నాయకులు ఊరేగింపులు ప్రారంభిస్తారు. శవాలపై ఓట్లు యేరుకునే రోజులు నర్ యివి... వుంటాను నర్... నమస్కారం నర్..."

రిసీవర్ని క్రెడిల్‌పై పెట్టేసి... టోపీ అందుకొని పెట్టుకుంటూ లేచాడు...

"విషయం విన్నారుగా... మీ కోరికా నెరవేరింది... ఒకరు నాతో బండిపై రండి... ఆంజనేయులూ నీవు రా... మరో ఇద్దరు వెనకాల రండి... కమాన్"

ఎన్‌ఫీల్డ్ దుమ్ము రేవుకుంటూ బైలుదేరింది.

*****

ఎస్సై మోటారుసైకిలు ఆగటంతో జనం తప్పుకుని వెళ్లిపోవటం ప్రారంభించారు, మనకెందుకొచ్చిన గొడవ అనుకుంటూ.

పోలీసులంటే భయం లేని కొందరు మొండి ఘటాలు మాత్రం ఇంకా నిలబడే వున్నారు, శవాన్ని ఏం చేస్తారో చూడాలనే ఆనక్తితో.

కానిస్టేబుల్ ఆంజనేయులు ముందుగా వెళ్లి జనాన్ని శవానికి దూరంగా నిలబడమని చెదరగొడుతూంటే

ఎస్సై నుందరం... సిన్సియర్ పోలీసాఫీనరు ఫోజులో అడుగులు వేస్తూ శవం దగ్గరకి నడవసాగాడు.

"చచ్చిన వాడి వివరాలు తెలిస్తే తప్ప అతని బేగ్రౌండ్ తెలీదు, ఏ అనామకుడో అయితే ప్రోబ్లెమ్ వుండదు" అనుకుంటూ శవాన్ని నమీపించాడు.

దగ్గరకెళ్లి వరిశీలనగా శవం ముఖంలోకి చూశాడు.

అంతే...

"బాబూ...రఘూ!" అంటూ కెవ్వున అరచి నేలకూలిపోయాడు...

అదే నమయానికి తక్కిన కానిస్టేబుల్స్ వచ్చారు.

"అరె! ఎస్సైగారబ్బాయిరా..." అన్నాడో కానిస్టేబులు కంగారువడిపోతూ.

"ముందు అయ్యగార్ని ఆనువత్రికి తీనుకుపోదాం వదండి" ఆంజనేయులు అంటూనే వెళ్లి ఓ రిక్షాని తీనుకువచ్చాడు.

కన్న కొడుకు శవాన్ని చూడగానే నేలకూలిన ఆ తండ్రి గుండెలా వగిలిపోయిందో అక్కడున్న వారందరికీ అర్థమైంది.

"అయ్యో పావం..." అనుకున్నారు అక్కడున్న వారిలో కొందరు. ప్రాణాలుండీ శవంలా ఆనువత్రికి వెళ్తున్న ఆ తండ్రినీ, శవంగా మారినా, ఇంకా జీవకళ ముఖం నుంచి నిష్క్రమించని ఇరవై ఏళ్ల ఆ కొడుకునీ, చూస్తూ...

"ఇప్పుడు ఆ కొడుకు... శవమై నంపాదించిపెట్టే రక్తవు సొమ్ముతో కూతురు పెళ్లి చేస్తాడా??? ఎంత అలవాటు వడ్డా స్వంత నెత్తురునే అత్తరుగా మార్చుకోగలడా??

●